www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 6 ఏప్రిల్ 2024 | 5 | కాకినాడ

భీమేశ్వరస్వామి సేవలో తెలంగాణ సిఎస్



ప్రత్యేక పూజలు చేస్తున్న తెలంగాణా సీఎస్

సామర్లకోట: భీమేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ చీఫ్ సెక్రెటరీ ఎ.శాంతకుమారి సందర్శించారు. ఆలయానికి వచ్చిన చీఫ్ సెక్రటరీకి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పులి నారాయణమూర్తి, అలయ కార్యనిర్వహణ అధికారి బళ్ల నీలకంఠం ఆలయ అర్చకలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నంది మండపంలో అర్చికులతో ఆశీర్వచనమ్, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ వై.శ్రీనివాస్, విఆర్ఒ నల్లజర్ల మురళీకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేనలో లుకలుకలు

- కొనసాగుతున్న టిక్కెట్ల రగడ
- పార్టీకి దూరమవుతున్న ముఖ్య నేతలు
- దృష్టి సారించని జనసేనాని

కవికొండల సరోజ

పాటంశెట్టి సూర్యచంద్ర

పితాని బాలకృష్ణ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొలదీ జనసేన పార్టీలో వర్గపోరు తారాస్థాయికి చేరుకుంటుంది. జనసేనాని నిర్ణయాలపై ముఖ్య నేతలు మండిపడుతున్నారు. కష్టపడి పని చేస్తున్న తమకు కనీస గుర్తింపు లేదని వాపోతున్నారు. చివరకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల నడుమ పార్టీని వీడుతున్నారు. రాష్ట్రంలోనే జనసేనకు బలమైన జిల్లాగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉంటుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఓట్లు సంఖ్య దాన్ని స్పష్టం చేస్తోందని అంటున్నారు. గత రాష్ట్రంలోనే ఏకైక స్థానం రాజోలులో గెలుపొందారు. 2019లో జిల్లాలో జనసేన 14 శాతం ఓట్లు సాధించింది. ఇటువంటి చోట్ల ఆ పార్టీలో లుకలుకలు ఒక్కొక్కటిగా బయట పడుతుండడం చర్చనీయాంశంగా మారింది. ఈ గ్రూపుల పోరు వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

టిక్కెట్లు దక్కక నిరాశ

ప్రశ్నించే పార్టీగా అవతారం ఎత్తిన జనసేన ఉమ్మడి జిల్లాలో ప్రజా సమస్యలపై పనిచేస్తూ వస్తుంది. ఆ పార్టీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు జనసేన సిద్ధాంతాలను కింద స్థాయి వరకు తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గడచిన ఐదేళ్లుగా సొంత సొమ్ములను ఖర్చు చేసుకుంటూ పార్టీ కోసం పని చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ బలాన్ని మరింతగా నిరూపించుకుంటామనే రీతిలో సాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే వైసిపి వ్యతిరేక ఓట్లను చీలనివ్వబోమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేయడంతో అనూహ్యంగా టిడిపితో పొత్తు పెట్టుకున్నారు. ఆ తర్వాత బిజెపి కూడా కూటమిలో చేరింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో 21 స్థానాలుండగా 8కి పైగా సీట్లను ఆ పార్టీ ఆశించింది. బలా బలాలు, సామాజిక సమీకరణలను బేరీజు వేయగా జనసేనకు ఆరు స్థానాలు దక్కాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి బరిలో నిలవగా కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీ, రాజోలు నుంచి వరప్రసాద్, పి.గన్నవరం నుంచి గిడ్డి సత్యనారాయణ, రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ, నిడదవోలు బరిలో కందుల దుర్గేష్ ఉన్నారు.

రాజీనామాలు

ప్రధానంగా జగ్గంపేట నుంచి పాఠంశెట్టి సూర్యచంద్ర టికెట్ ఆశించి భంగపడి చివరకు జనసేన అధినేత నిర్ణయాన్ని కాదని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కష్టపడి పనిచేసిన తనకు గుర్తింపు దక్కలేదని మండిపడుతూ ఇండిపెండెంట్ గా ప్రచారం చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడు దుర్గేష్ సర్ది చెప్పే ప్రయత్నం చేసినా అధినేత నుంచి ఎటువంటి హామీ రాకపోవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. జనసేనలో ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ కాకినాడ సిటీ మాజీ మేయర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి సరోజ కూడా ఇటీవలే పార్టీకి రాజీనామా ప్రకటించారు. పార్టీలో ఉన్న బీసీలను కనీసంగా విలువ ఇవ్వడం లేదంటూ ఆమె తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కాపుల పార్టీ మాత్రమేనని బిసి అయిన తనను విస్మరించారని చెప్పుకున్నారు. అన్ని కులాలు తనకు సమానమే అంటున్న పవన్ 21సీటుల్లో శెట్టిబలిజకు ఒక్కస్థానం కేటాయించలేదన్నారు. ముమ్మిడివరంలో ఇన్‌ఛార్జ్ పితాని బాలకృష్ణకు టికెట్ దక్కకపోవడంతో వైసిపిలో చేరారు. జనసేన పార్టీలో కష్టపడినవారికి కాకుండా ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పార్టీ నాయకుడు నాదెండ్ల మనోహర్ కలసి టికెట్లు అమ్ముకున్నారని బాలకృష్ణ ఆరోపిస్తున్నారు. అమలాపురం సీటుని ఆశించగా టిడిపికి కేటాయించడంతో రెండు రోజుల కితం శెట్టిబత్తుల రాజబాబు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఇలా బలంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో జనసేనకు షాకుల మీద షాకుల తగులుతున్నాయి. దీనిపై ఆ పార్టీ అధినేత కనీసంగా మాట్లాడకపోవడం చర్చనీయాంశంగా మారింది. గ్రూపుల పోరుని సద్దుమణిగించి, అసంతృప్తులను బుజ్జగించి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన పెద్దలు కనీసంగానైనా స్పందించకపోవడం విచారకరమని ఆ పార్టీలోనే కొంతమంది చర్చించుకోవడం విశేషం.

నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్

ప్రజాశక్తి - కాకినాడ

యువత తమలోని నైపుణ్యాలను మెరుగు పరుచుకుని ఉన్నత శిఖరాలకు చేరేందుకు కృషి చేయాలని కలెక్టర్ జె.నివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సూర్య కళా మందిరంలో సంజీవ్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులను అందరిని సమకూర్చి, సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత తమలోని నైపుణ్యాలను మెరుగు పరుచుకుని ఉన్నత స్థాయికి చేరేందుకు కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో యువత భాగస్వామ్యం, ఓటు హక్కు వినియోగం ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టికి, బలోపేతానికి ఎంతో అవసరమన్నారు. తొలి రోజుల్లో చాలా దేశాల్లో చదువుకున్నవారికి మాత్రమే ఓటు హక్కు కల్పించేవారని, మన భారతదేశంలో మాత్రం 18 సంవత్సరాలు నుంచి ప్రతి ఒక్కరికి ఓటు వేసే హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఇదే మన భారత రాజ్యాంగం యొక్క విశిష్టతన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ కళాశాల ప్రతినిధులు ఆనంద రాయుడు, పి.రామ సంజీవ్, సి.రామ్‌ప్రసాద్, కాకినాడ అర్బన్ తహశీల్దార్ కె.చెల్లన్నదొర, స్వీప్ నోడల్ అధికారి పి.విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

ప్రయివేటు టీచర్‌కు ఆర్థిక సాయాన్ని అందిస్తున్న పిటిఎల్‌యు ప్రతినిధులు

ప్రయివేటు టీచర్‌కు పిటిఎల్‌యు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పిఠాపురం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రయివేటు టీచర్ కె.కిరణ్‌కుమార్‌కి ప్రయివేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ ఆర్థిక సాయాన్ని అందించింది. స్థానిక సూర్యరాయ డిగ్రీ కాలేజీలో పని చేస్తున్న కిరణ్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మూడు నెలలపాటు బెడ్ రెస్ట్ అవసరమని వైద్యులు సూచించారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ప్రయివేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ ప్రతినిధులు ఆయనను పరామర్శించారు. రూ.40 వేల ఆర్థిక సాయాన్ని అందించడంతోపాటు, నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు టీచర్స్‌కు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కోసం ప్రతీఒక్కరికీ పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించేలా యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. తోటి ఉపాధ్యాయుడికి సాయం చేసేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ సలహాదారులు పి.కృష్ణారావు, రాష్ట్ర కోర్డినేటర్ పి.కిరణ్‌కుమార్‌రాజు, నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనుబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పెద బ్రహ్మదేవం గ్రామంలో శ్రీ శారద రామకృష్ణ సేవాసమితిలో శనివారం విశ్వ మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఫిట్స్, చిన్నపిల్లల్లో మందబుద్ధి, మాటలు లేకపోవడం, మానసిక సమస్యలు, ఆస్తమా, బ్రెయిన్ సమస్యలు, పక్షవాతం, ఎన్నో సంవత్సరాలుగా నిద్ర పట్టక పోవడం, కీళ్లవాతం, హార్ట్ సమస్యలు, పైల్స్, ఫిస్టులా, సోరియాసిస్, డెంగ్యూ ఫీవర్స్, మరియు స్త్రీలలో వచ్చే అన్ని రకాల గైనిక్ అనారోగ్య సమస్యలకు ఉచితంగా వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా హోమియోపతి మందులు అందిస్తామని వివరించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రూ.1.38 లక్షల నగదు స్వాధీనం

నగదును స్వాధీనం చేసుకున్న ఎన్నికల అధికారులు

ప్రజాశక్తి - పెద్దాపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం స్థానిక పాండవుల మెట్ట సమీపంలోని గుర్రాల సెంటర్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహించిన తనిఖీల్లో రూ.1,38,800 నగదును స్వాధీనం చేసుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, హౌసింగ్ ఇఇ కె.వెంకటరాజ గుప్తా ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారన్నారు. ఈ తనిఖీల్లో లభించిన నగదుకు సంబంధించి సంబంధిత వాహనదారుని వద్ద సరైన పత్రాలు చూపించకపోవడంతో నగదును సీజ్ చేసి కాకినాడ ట్రెజరీకి జమ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో రూ.50 వేలకు మించి నగదును తీసుకెళ్లేవారు సరైన పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు.

సిఎస్‌కు పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న కలెక్టర్

తెలంగాణ ప్రభుత్వ సిఎస్‌ను కలిసిన కలెక్టర్

కాకినాడ: కాకినాడ జిల్లాకు వచ్చిన తెలంగాణ ప్రభుత్వ సిఎస్ ఎ.శాంతికుమారిని కలెక్టర్ జె.నివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు కలెక్టర్ నివాస్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

పిల్లలను బాధ్యతాయుతంగా పెంచాలి

అతిథి ప్రవీణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న స్కూల్ యాజమాన్యం ప్రతినిధులు

ప్రజాశక్తి - గండేపల్లి

పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్లాలంటే తల్లిదండ్రులు చిన్ననాటి నుంచి పిల్లలను బాధ్యతాయుతంగా పెంచాలని శాంతి నికేతన్ విద్యాసంస్థల అధినేత ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ గీతం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 28వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కెహెచ్.నాయక్, శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ ప్రవీణ్‌కుమార్, ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత ఉండవల్లి పద్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాల ద్వారా వెలికి తీయవచ్చని అన్నారు. సుదీర్ఘ కాలంపాటు ఎన్నో వందల విద్యార్థులను తీర్చిదిద్ది పాఠశాల ఉన్నతికి కృషి చేసిన కరస్పాండెంట్ విఎస్‌పి.చౌదరిని అభినందించారు.

కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

కరప ఎన్నికల ప్రచారంలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న పంతం నానాజీ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్రవారం జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. **కాజులూరు** మండలంలోని అంద్రంగి, పెనుమళ్ళ, తను మల్ల గ్రామాల్లో వైసిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి సభ్యులు వనుము వెంకట సుబ్బారావు, వైస్ ఎంపిపి పెద్దిరెడ్డి వెంకట రమణ, సర్పంచులు పెద్దిరెడ్డి సుజాత, పిల్లి కృష్ణమూర్తి, గంజా దేవి పాల్గొ న్నారు. **సామర్లకోట** పట్టణానికి చెందిన పలువురు మాజీ కౌన్సిలర్లు కేతా వెంకటలక్ష్మి, సాయి శంకర్ దంపతులు, నీలం శివశంకర్, నరవ మోహన్, కేత సుబ్బారావు, శెట్టి ఆనంద్ వైసిపిలో చేరారు. స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి పెద్దాపురం నియోజక వర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, డాక్టర్ గోరకపూడి చిన్నయ్యదొర పాల్గొన్నారు. అలాగే స్థానిక 8వ వార్డు వైసిపి కౌన్సిలర్ పిల్లాడి సత్యవతి, పాలచర్ల కళ్యాణ్ కుమార్‌లు టిడిపిలో చేరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ కమిటీ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, కౌన్సిలర్ బలుసు వాసుల ఆధ్వర్యంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు బడుగు శ్రీకాంత్, వల్లూరి దొర, తాతపూడి కృష్ణబాబు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక 2, 3, 4 వార్డు ల్లో మాజీ ఎంఎల్ఎ వర్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పవన్ కళ్యాణ్‌కు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు రెడ్డం భాస్కర్‌రావు, సత్యనారాయణ పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలంలోని పటవల పంచాయతీ పరిధిలో ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, వైసిపి నాయకుడు పితాని బాల కృష్ణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాఘవేంద్రపురం, పటవల, శాంత మూల గ్రామాల్లో ఇంటిం టికి, రోడ్ షో ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పినపోతు కామేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సాగర్, స్థానిక ఎంపిటిసి సభ్యులు తణుకు వరలక్ష్మి, నాయకులు సత్తిబాబు, కాదా గోవింద కుమార్ పాల్గొన్నారు. **కరప** స్థానిక పల్లపు వీధికి చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. శుక్రవారం పల్లపువీధి రామాలయం వద్ద చిన్నారి శ్రీను నాయకత్వంలో శ్రీపాదం రాజు, గండి వీర బ్రహ్మం, పున్యమంతుల సత్యనారాయణ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన కాకినాడ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో భోగిరెడ్డి కొండబాబు, తుమ్మల పల్లి మాచ రావు, పాల్గొన్నారు. **కాకినాడ** స్థానిక 25వ డివిజన్ పప్పులు మిల్లు ప్రాంతంలో జయహో బిసి సమావేశాన్ని నిర్వహించారు. 25వ డివిజన్ వైసిపి నాయ కులు పాలెపు చిన్ననూకరాజు తన అనుచర వర్గంతో కలిసి టిడిపిలో చేరారు. మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండ బాబు వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, స్థానిక నాయకులు మేడిశెట్టి చిన్ని, చిక్కాల రామచంద్రరావు పాల్గొన్నారు. **రౌతులపూడి** మండలంలోని దిగు వాసివాడి గ్రామం లో టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ కుమారుడు దర్శన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సత్య నారాయణ, ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపిపి భాస్కర్ బాబు, ఎంపిటిసి సోమరౌతు రవి, మాజీ సర్పంచ్ పంచాడ బుజ్జి పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని దివిలి గ్రామంలో విజయ సంకల్ప ప్రచార యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** కాకినాడ అర్బన్ పరిధిలోని 48వ డివిజన్లో జనసేన రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ, కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌కి మద్దతుగా టిడిపి రూరల్ నియోజక కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారా యణమూర్తి, మాజీ ఎంఎల్ ఎ పిల్లి అనంత లక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.సందీప్, కె.ప్రభాకర్, వి.ఏసుదాసు, ఎన్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వరుపుల రాజా తనయుడు వరుపుల సాయి తర్షిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి రాజా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారని గుర్తు చేశారు. మా అమ్మ సత్యప్రభ మా కుటుంబ సభ్యులందరూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంపై శిక్షణా తరగతులు

శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆధునిక భవన నిర్మాణాలకు సంబంధించి ఎలక్ట్రీషియన్స్ ఎప్పటికప్పుడు వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని ఇంటర్నేషనల్ కాపర్ కౌన్సిల్ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో మండల ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతులలో ఆయన మాట్లాడారు. పెద్ద పెద్ద భవంతులు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్లు నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఎలక్ట్రికల్ కార్మికుడు ఆధునిక నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన ఎలక్ట్రీషియన్స్‌కు ఆయన సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో బుడతా సుధాకర్, నాలం శ్రీనివాసరావు, లంక చంటి, కందిరెల్ల దుర్గాప్రసాద్, బైలపూడి రాంబాబు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి



కాకినాడలో జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ నివాస్

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కాకినాడ** స్థానిక ఇంద్రపాలెం లెడీస్ లయన్స్ క్లబ్ వద్ద జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జె.నివాస్, జెసి ఎస్.రామ్‌సుందర్ రెడ్డి, జడ్‌పి సిఇఒ ఎ.శ్రీరామచంద్రమూర్తి, కాకినాడ కమిషనర్ జె.వెంకటరావు, ఇతర ప్రజాసంఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ మనందరికీ స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రమణమూర్తి, పశుసంవర్ధక శాఖ జెడి ఎస్.సూర్య ప్రకాశరావు, ఆర్‌డిఒ ఇట్ల కిషోర్ పాల్గొన్నారు. **రౌతులపూడి** మండల కేంద్రంలో ఆదిఆంధ్ర అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తేల అబ్బు, కె.నాని, జి.నూకరాజు పాల్గొన్నారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి తహశీల్దార్ శాంతిలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేగేశ్వరరావు, గ్రామ రెవెన్యూ ఉద్యోగ సంఘ అధ్యక్షులు ఈశ్వరరావు, అధికారులు సత్తిబాబు, సూర్యనారాయణ మూర్తి, సుబ్రమణ్యం, శ్రీనివాస్, దుర్గారావు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక 6వ వార్డులో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఉబా జాన్ మోజెస్, గోకిన సునేత్రదేవి, వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు, గోరకపూడి చిన్నయ్యదొర పాల్గొన్నారు. అలాగే మండలంలోని వేట్లపాలెం గ్రామంలో జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని టిడిపి నాయకులు గుణ్ణం చంద్రమౌళి, గుణ్ణం రిత్విక్ ఆవిష్కరించారు. **యు.కొత్తపల్లి** మండలంలో పలు గ్రామాల్లో జగజ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు మోర్త రవి మాదిగ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జిల్లా నాయకులు సిద్ధాం తపు బెన్‌జాన్సన్ పాల్గొన్నారు. **ఏలేశ్వరం** స్థానిక పెద్దవీధి ఎస్‌సి ప్రాంతంలో వైసిపి అభ్యర్థి వరుపుల సుబ్బారావు, స్థానిక మెయిన్ రోడ్‌లో ఎంఆర్ పిఎస్ అధ్యక్షుడు అనంత రపు రాజు, ప్రత్తిపాడు కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మళ్ల గంగాధర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాకాడ నాగేశ్వరరావు, దామర్‌సింగ్ కన్నారావు, పలివెల నూకరాజు పాల్గొన్నారు. **కరప** టిడిపి ఎస్‌సి సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చాట్ర ఇమ్మాను యేలు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉందుర్తి ప్రకాశ రావు, సవరపు సత్తిబాబు, దార్ల శ్రీను, రాయి చిన్నా పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణంతోపాటు, మండల పరిధిలోని పలు గ్రామాల్లో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో ఆర్‌డిఒ జె.సీతారామారావు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక కొండయ్య పేటలో మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కరరావు, కట్టా రాజ బాబుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. **కాకినాడ రూరల్** బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వ ర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రత్న ప్రసాద్, రాజా, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.

యు.కొత్తపల్లిలో

నేరాలు ఘోరాలు

విద్యుత్ స్తంభాన్ని ఢీ కొని ఒకరి మృతి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

మోటారు బైక్ పై వెళ్తూ అడ్డు వచ్చిన గేదెను తప్పించబోయి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న ఘటనలో ఒకరు మతి చెందాడు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి ముమ్మిడవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేదునూరు కు చెందిన నక్కా శ్రీనివాస్, పుల్లేటికుర్రు రామాలయం పేటకు చెందిన నక్కా శ్రీరామ్ అమలాపురం గడియార స్తంభం ప్రాంతంలోని అపోలో ఫార్మసీ లో పని చేస్తున్నారు. ఇద్దరు శుక్రవారం కాకినాడ లోని ప్రధాన కార్యాలయానికి బైక్ పై వెళ్లి తిరిగివస్తున్నారు. అయితే ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బొండాయి కోడు ప్రాంతంలోని పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారి 216పై అడ్డు వచ్చిన గేదెను తప్పించబోయి వీరి బైక్‌తో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టారు. దీనితో బైక్ నడుపుతున్న శ్రీనివాస్ కు తీవ్రగాయలు అయ్యాయి. అతనిని స్థానిక ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెనుక కూర్చున్న శ్రీరామ్ ప్రమాద స్థలంలోనే మతి చెందాడు. మతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎస్ఐ డి.సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపిటిసి మృతి

ప్రజాశక్తి - కాజులూరు

ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో ఎంపిటిసి మాజీ సభ్యులు ముడికి నాగేశ్వరరావు(70) మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. ముడికి నాగేశ్వరరావు కాజులూరు నుంచి తిప్పరాజుపాలెంకు బైక్‌పై వెళ్తున్నాడు. ఇదే సమయంలో కాజులూరు వైపు బైకుపై వస్తున్న యువకులు వేగంగా వచ్చి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు కిందపడి గాయపడ్డారు. వెంటనే స్థానికులు ఆయన్ని రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తులసీరామ్ తెలిపారు. 2014 నుంచి 19 వరకు ఆయన తిప్పరాజుపాలెం, చేదువాడ ఎంపిటిసి సభ్యునిగా ఉన్నారు. నాగేశ్వరరావు మృతి పట్ల రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, వైసిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్, జడ్‌పిటిసి సభ్యులు వనుము వెంకటసుబ్బారావు, ఎంపిపి మాత భారతి, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని ఏడిదలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏడిద బల్లగేటు సెంటర్‌లో లారీ ఢీకొని చేతిపై నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. స్థానికులు 108కి సమాచారం అందించగా క్షతగాత్రుడిని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ తీసుకెళ్లారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియాల్సి వుంది.

ఆదిత్య క్రికెట్ లీగ్ విజేత 'ట్రిపుల్ ఇ' జట్టు

ప్రజాశక్తి - గండేపల్లి

నరారంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గత మూడు వారాలుగా వివిధ విభాగాలకు చెందిన ఇంజనీరింగ్, ఫార్మసీ, ఫోరెన్సిక్ మరియు బిజినెస్ స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన క్రికెట్ పోటీలు స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి. ఫైనల్ పోటీలలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన తృతీయ ట్రిపుల్ ఇ విభాగం జట్టు జట్టు విన్నర్‌గానూ, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన జట్టు రన్నర్‌గా నిలిచంది. విన్నర్ జట్టుకు రూ.15 వేలు నగదు బహుమతి, రన్నర్ జట్టుకు రూ.10 వేలు నగదు బహుమతులను అందించారు. అలాగే ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం ఇసిఇ జట్టు 3వ స్థానంలో నిలిచి రూ.5000/- నగదు బహుమతి గెలుపొందింది. విజేతలకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ డోలా సంజయ్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నిర్వహించిన పోటీలు పూర్తి స్థాయి క్రీడా స్ఫూర్తితో ఎంతో రసవత్తరంగా జరిగాయని అన్నారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధిపతి జివి.ప్రతాప్ రెడ్డి, పిజికల్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

విన్నర్ జట్టుకు ట్రోఫీని అందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్స్

బాలల ఎదుగుదలకు క్రీడలు దోహదం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఆట, పాటలు లేని బాల్యం పరిపూర్ణమైంది కాదని, పిల్లలను ఆరుబయట ఆటలు ఆడేందుకు పెద్దలు ప్రోత్సహించాలని ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ కె.వెంకటరమణ అన్నారు. శుక్రవారం బోటు వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. ఆడటం, పాడటం అనేది మనిషి సహజమైన స్వభామని, ఇది పిల్లల్లో అధికమని అన్నారు. ఆటలాడటం పట్ల పిల్లలు అమితమైన శ్రద్ధ చూపుతారని అన్నారు. ఆటలు ఆడటం వలన పిల్లలకు ఒత్తిడి ఉండదని, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత కలుగుతుందన్నారు. నేడు పిల్లలు ఆన్‌లైన్ గేమ్స్ ఆడటం వలన శారీరిక వ్యాయామం లోపించడమే కాకుండా కళ్ళు, మెడ నరాలు, తలకు సంబంధించిన ఆరోగ్య సమ స్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. దీన్ని అధిగమిం చడం కోసం పిల్లలను ఉదయం లేదా సాయంత్రం వేళ ఆటలు ఆడించడానికి ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరమణ

7న ఆర్చరీ పోటీలు

ప్రజాశక్తి - పిఠాపురం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 7వ తేదీన జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జెఎన్ ఎస్.గోపాలకృష్ణ, పి. లక్ష్మణరావు ఓ ప్రకట నలో తెలిపారు. స్థానిక ఆర్ఆర్‌బి హెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఇండియన్ రౌండ్ బౌ విభాగంలో ఆల్ ఏజ్ క్యాటగిరీస్‌లో ఆర్చరీ ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఇతర వివరాలకు 9989001162 నెంబర్‌ను సంప్రదించా లన్నారు.

నేడు పెద్దాపురం శ్రీ ప్రకాష్‌లో 'హరివిల్లు'

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో పెద్దాపురం, కాకినాడ శ్రీ ప్రకాష్ స్కూల్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో మ్యూజిక్, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ విభాగాల్లో 'హరివిల్లు' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హరివిల్లులో దేశంలోని 10 రాష్ట్రాలకు, ప్రపంచంలోని 10 దేశాలకు సంబంధించిన పండుగలు, సాంస్కృతిక ప్రాముఖ్యతపై విద్యార్థులు కళారూపాలు ప్రదర్శిస్తారన్నారు. దీంతోపాటు మ్యూజికల్ ఫెస్టివల్ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంఎల్‌సి సురభి వాణి దేవి, అతిథులుగా దాస్యం గీతా భాస్కర్, డాక్టర్ డి.రామగణేష్ పాల్గొంటారన్నారు.కావున ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లీదండ్రులు, అభిమానులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్‌ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం. - D.no:6-7-21/8, first floor, Sai Complex, Opp.Viveka Junior College, Balaji Road,Tuni

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-04-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1316.09 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, Opp.Zed Labs, R.R.Peta, Eluru. నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాలొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్

KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road, , Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager, p.hemanth kumar 8074656196

మహిళతో మాట్లాడుతున్న మల్లాడి సత్తిబాబు, బీరా స్వామి

కాంగ్రెస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 19 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.వైథిలింగంను గెలిపించాలంటూ యానాం ఎన్నికల ఇన్‌ఛార్జ్ మల్లాడి సత్తిబాబు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. శుక్రవారం తీర ప్రాంతమైన సావిత్రి నగర్, గిరియాంపేటలో ఆయన పర్యటించి ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మేలు చేస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మల్లాడి బీరాస్వామి, ప్రసాద్‌రాజు, చీకట్ల రామకృష్ణ, లంకే అంజయ్య. కె.శ్రీను, సుబ్బారావు, చక్రవర్తి, బంగారం, వేపాటి వెంకటేశ్వర్లు, హరి సత్యనారాయణ, మున్నా, గణేష్, పాల్గొన్నారు.

టిడిపికి పెరుగుతున్న మద్దతు

ప్రజాశక్తి - సామర్లకోట

పెద్దాపురం నియోజకవర్గంలో టిడిపికి ప్రజల నుంచి మద్దతు పెరుగుతుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక 1వవార్డు రాజీవ్ గృహకల్పలో టిడిపి కూటమి ఎన్నికల ప్రచారం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ పర్యటనలో ఎంఎల్ఎ రాజప్పతోపాటు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మల రామస్వామి, బిజెపి నియోజక వర్గ కన్వీనర్ విత్తనాల వెంకట రమణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజప్ప మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ విధానాలపై విసుగు చెంది ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్‌లు సయితం టిడిపిలో చేరుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారికి కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, కంటే జగదీశ్ పాల్గొన్నారు.

పిబి దేవంలో అన్నదానం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పెదబ్రహ్మదేవం గ్రామంలో బొబ్బిలి దేవమ్మ దేవస్థానం వద్ద శుక్రవారం మహాన్నదానం నిర్వహించారు. తొలుతగా పెదబ్రహ్మదేవం చిన్నరేవు పంటపొలాల మధ్య రైతుల ఆర్థిక సహకారంతో నిర్మించిన బొబ్బిలి దేవమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త చందవోలు వీరవెంకట సత్యనారాయణ మూర్తి, కమిటీ సభ్యులు తోటకూర పెద్ద రామారావు, తోటకూర సత్తిబాబు, బండారు కొండ, కట్టా చక్రరావు, తిరంశెట్టి సతీష్ పాల్గొన్నారు.

ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఓటును ప్రాథమిక హక్కుగా గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయడాన్ని బాధ్యతగా భావించాలని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ అన్నారు. శుక్రవారం బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎవరిని ఎన్నుకున్నా ఫలితం ఒకటే కదా అని భావించకుండా ఓటు వేయాలని అన్నారు. ఓటును సక్రమంగా వినియోగించడం ద్వారా ఆదర్శ ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చునని అన్నారు. ఓటర్ల క్రియాశీలత భాగస్వామ్యమే ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్.శ్రీనగేష్ పాల్గొన్నారు.

పత్రిక సవరణ ప్రకటన

ది.వి. 05-04-2024వ తేదీన ఇచ్చిన ప్రకటనలో **O.S. 88/2019** కి బదులు O.S. 214/2015 గా ముద్రణ జరిగినది. సదరు ప్రకటనలో O.S. 214/2015 కి బదులు **O.S. 88/2019** గా భావించాలి అని ఈ సవరణ ప్రకటన ద్వారా ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయుచున్నాము.

V.GOPALA RAO
Cell: 9849146692
B.V.V.S.KAMESWARA RAO
రామచంద్రాపురం Advocates, Ratnampeta
ది.04-04-2024 Ramachandrapuram

లింకు దస్తావేజులు పడిపోయినవి

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, జి.మేడపాడు గ్రామం, కచేరి వీధి, డోర్ నెం. 5-110 కు చెందిన ఆచంట రాంబాబు (లేటు) గారి భార్య ఆచంట సుజాతకు చెందిన కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, జి.మేడపాడు గ్రామంలో సర్వే నెం. 272/19లో 501 చదరపు గజాలు స్థలంనకు చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులు 1) 3172/2002, 2) 4125/2015, 3) 4353/2015 లు ది. 05-03-2024 నాడు సామర్లకోటలో జిరాక్సు తీయించుకొనుటకు వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాను.

ఆచంట సుజాత, W/o. రాంబాబు (లేటు)
డోర్ నెం. 5-110, కచేరి వీధి, జి.మేడపాడు
సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా
సెల్: 7013384245

CONDITIONAL NOTICE TO RESPONDENT FOR FURNISHING SECURITY

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తాడేపల్లిగూడెం

I.A. No. 1186/2023, O.S. No. 48/2023

Between:
1. ఉన్నమట్ల రమేష్‌బాబు -పిటీషనర్/వాది
మరియు
1. తళంశెట్టి ఆదినారాయణ -రెస్పాండెంట్/ ప్రతివాది

టు:
రెస్పాండెంట్/ ప్రతివాది: తళంశెట్టి ఆదినారాయణ, తండ్రి: సూర్యారావు, నివాసం: చిపూరగూడెం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా.

మీ పై శ్రీ కోర్టు వారు Conditional Atachment జారీ చేసిరి. మీకు ఎన్నిసారు నోటీసులు పంపించుచున్నప్పటికీ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలు పరుచుటకు ఉత్తర్వులు ఇచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ప్రకటన వెలువడిన 48 గంటలలో Suit Amount రూ. 27,15,733/-లు Suit మొత్తమునకు ఇవ్వవలసినదిగా, అట్లు ఇవ్వనిచో పిటిషన్ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని జప్తు చేయుదమని ఇందు మూలముగా మీకు తెలియపర్చడమైనది.

వాయిదా తేది: 06-4-2024

వి.ఆర్.వి.ప్రసాద్
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది: 05-4-2024 సెల్: 9182654902

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. 226/2023

Between:
పెంకే రామకృష్ణ ...వాది
మరియు
పెంకే సూర్యకాంతం వగైరాలు ...ప్రతివాదులు

టు:
2వ ప్రతివాది :
పెంకే కృష్ణవేణి, W/o. (లేటు) ప్రభాకరరావు, డో.నెం. 2-304, ఇంటి నెం. 10, శ్రీ సాయిరామ్ రెసిడెన్సీ, టి.వి.ఎస్. షోరూం, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావా ఓ.ఎస్. 226/2023 నందు శ్రీ కోర్టువారు 2వ ప్రతివాదికి ఎన్నిపర్యాయములు సమన్లు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పి పంపించి వేయుచున్నందున ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా శ్రీ పై కోర్టువారు జారీ చేసిన నోటీసు ప్రకారంగా 2వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 22-04-2024 సం॥రం** తేదీన వాయిదా ఉన్నది. **ది. 22-04-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది కృతంగా గానీ హాజరు కావలెను. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //

రెడ్డిపల్లి సీతన్న
కడిమిశెట్టి నారాయణరెడ్డి, అడ్వకేట్స్
పిఠాపురం పిఠాపురం.
ది.05-04-2024 సెల్: 9848562162

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

I.A. 284/2023 in O.S. 226/2023

Between:
పెంకే రామకృష్ణ ...పిటీషనర్ / వాది
మరియు
పెంకే సూర్యకాంతం వగైరాలు ...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు:
2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాది :
పెంకే కృష్ణవేణి, W/o. (లేటు) ప్రభాకరరావు, డో.నెం. 2-304, ఇంటి నెం. 10, శ్రీ సాయిరామ్ రెసిడెన్సీ, టి.వి.ఎస్. షోరూం, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటీషన్ ఐ.ఎ. 284/2023 నందు శ్రీ కోర్టువారు 2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాదికి ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పి పంపించి వేయుచున్నందున ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా శ్రీ పై కోర్టువారు జారీ చేసిన నోటీసు ప్రకారంగా 2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 22-04-2024 సం॥రం** తేదీన వాయిదా ఉన్నది. **ది. 22-04-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది కృతంగా గానీ హాజరు కావలెను. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //

రెడ్డిపల్లి సీతన్న
కడిమిశెట్టి నారాయణరెడ్డి, అడ్వకేట్స్
పిఠాపురం పిఠాపురం.
ది.05-04-2024 సెల్: 9848562162

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని నీలాద్రి రావు పేటలో వైసిపి కార్యాలయాన్ని ఎంపిపి చల్లగల దొరబాబు, మండల వైసిపి అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని గెలిపించుకునేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేష్ బాబు, వైసిపి నాయకులు ఇనుగంటి గోపాలకృష్ణగోపి, కాకి శ్రీను, పాలచర్ల వెంకన్న చౌదరి పాల్గొన్నారు.

గ్రామపంచాయతి కార్యాలయం - మామిడికుదురు

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

ఆ.క. నెం./2024 తేది.05-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 10-4-2024 బుధవారం ఉదయం 10 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుధ్య పరికరములు సరఫరా	500/-
2	2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- గౌస్ మొహిద్దీన్ (బాబు) సర్పంచ్, గ్రామపంచాయతి, మామిడికుదురు
సం/- పి.ఎస్.వి.ప్రసాద్ పంచాయతి కార్యదర్శి, మామిడికుదురు

గ్రామపంచాయతి కార్యాలయం - గోగన్నమఠం

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

ఆ.క. నెం./2024 తేది.06-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గోగన్నమఠం గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 12-4-2024 శుక్రవారం ఉదయం 11 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుధ్య పరికరములు సరఫరా	500/-
2	2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి అల్లు విజయలక్ష్మి సురేష్‌బాబు సర్పంచ్, గ్రామపంచాయతి, గోగన్నమఠం
సం/- పి.ఎస్.వి.ప్రసాద్ పంచాయతి కార్యదర్శి, గోగన్నమఠం

గ్రామపంచాయతి కార్యాలయం - నగరం

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

ఆ.క. నెం./2024 తేది.05-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, నగరం గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 10-4-2024 బుధవారం మధ్యాహ్నం 2 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుధ్య పరికరములు సరఫరా	500/-
2	2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి జాలెం రమణకుమారి సర్పంచ్, గ్రామపంచాయతి, నగరం
సం/- పి.ఎస్.వి.ప్రసాద్ పంచాయతి కార్యదర్శి, నగరం

గ్రామపంచాయతి కార్యాలయం - గెద్దాడ

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

ఆ.క. నెం./2024 తేది.06-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గెద్దాడ గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 12-4-2024 శుక్రవారం మధ్యాహ్నం 2 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుధ్య పరికరములు సరఫరా	500/-
2	2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి గుబ్బల గీతా భవాని నాగరాజు సర్పంచ్, గ్రామపంచాయతి, గెద్దాడ
సం/- పి.ఎస్.వి.ప్రసాద్ పంచాయతి కార్యదర్శి, గెద్దాడ

మీ జ్ఞాపకాల ఒడిలో...



భౌతికంగా
మీరు మానుండి దూరమై
దివికేగి సంవత్సర కాలం గడిచినను...
మీతో జ్ఞాపకాలను
మరువలేకున్నాము...
మీ పవిత్రాత్మకు శాంతి
కలుగచేయాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శ్రీ నార్ని తాతాలు (నానాజీ) గారు
జనసేన పార్టీ నాయకులు, నిడదవోలు నియోజకవర్గం, కె.సావరం, ఉండ్రాజవరం మండలం
జననం: 1958
మరణం: 19-03-2023

భార్య: నార్ని ధనలక్ష్మి

కుమారులు: నార్ని రామకృష్ణ, సర్పంచ్, కెసావరం
నార్ని శరత్ కుమార్
కుమార్తె: యర్రంశెట్టి వెంకట రమణ
అల్లుడు: వెంకట సుబ్బారావు (వెంకట్)
తమ్ముడు: నార్ని బ్రహ్మాజీ (లేటు)
తమ్ముడు - మరదలు:
నార్ని తాతాజీ, ప॥గో॥జిల్లా బి.జె.పి. అధ్యక్షులు - పూర్ణిమజ్యోతి
చెల్లెళ్ళు - బావలు: తోట సుబ్బలక్ష్మి - చిన వెంకన్న
పులుపు అక్కమాంబ - శ్రీను

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

ప్రకటన

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : పిఠాపురం

I.A. No. 106/2023
O.S. No. 53/2023

Between:
గురవాని నానాజీ ...పిటీషనరు / వాది
మరియు
గొర్రెల మంగబాబు ...రెస్పాండెంట్ / ప్రతివాది

రెస్పాండెంట్ / ప్రతివాది :
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 42 సం॥లు, డో.నెం. 6-1-123, మారెమ్మతల్లి గుడి దగ్గర, మిరపకాయల వీధి, పిఠాపురం, పిఠాపురం పి.జె.సి.జె.సి. పరిధి

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్ / ప్రతివాది అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 16-04-2024** తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాను మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ది. 16-04-2024వ సం॥రం తేదీని ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా : 16-04-2024

మేరుగు రాజారావు
సి.హెచ్. రమణి, అడ్వకేట్స్
పిఠాపురం. పిఠాపురం.
ది.03-04-2024 సెల్: 94405 22671

ప్రకటన

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : పిఠాపురం

O.S. No. 53/2023

Between:
గురవాని నానాజీ ...వాది
మరియు
గొర్రెల మంగబాబు ...ప్రతివాది

ప్రతివాది :
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 42 సం॥లు, డో.నెం. 6-1-123, మారెమ్మతల్లి గుడి దగ్గర, మిరపకాయల వీధి, పిఠాపురం, పిఠాపురం పి.జె.సి.జె.సి. పరిధి

పై నెంబరు దావా నందు ప్రతివాది అయిన మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీకు సమన్లు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 16-04-2024** తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాను మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ది. 16-04-2024వ సం॥రం తేదీని ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా : 16-04-2024

మేరుగు రాజారావు
సి.హెచ్. రమణి, అడ్వకేట్స్
పిఠాపురం. పిఠాపురం.
ది.03-04-2024 సెల్: 94405 22671

మహారాజశ్రీ పెద్దాపురం 7వ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 121/2015

బిట్వీన్:
శ్రీమతి చిన్నం వెంకటలక్ష్మి మరియు మరియొకరు -వాదులు
మరియు
M/s. ఆంధ్రాబ్యాంకు (A Banking Company) రిప్రజెంటెడ్ ఇట్స్ ఛైర్మన్, హైదరాబాదు మరియు ఇతరులు -ప్రతివాదులు

To:
D-5: కర్రి వెంకట కృష్ణారెడ్డి, తండ్రి: తిరపారెడ్డి, డోరు నెం. 3-25, సర్పవరం, కాకినాడ.

పై నెంబరు దావా నందు 5వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు పుచ్చుకొనక ఎవాయిడ్ చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు మేరకు ఈ పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, పై దావాలో 5వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 16-4-2024 వాయిదా అయివున్నది. అందువలన మీరు **ది. 16-4-2024వ తేదీ ఉదయం 10 గం॥ 30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై మీరు స్వయముగా గాని, మీ అడ్వకేట్ ద్వారా గాని మీ అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేని యెడల మిమ్మలను Exparte చేసి మీ పరోక్షమున పై దావా తీర్మానము చేయబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

ఇ.మురళీ శ్రీధరబాబు
(ఇ.యమ్.యస్.బాబు)
రాజమహేంద్రవరం అడ్వకేట్, 74-7-34,
05-4-24 సూర్యోదయ టవర్స్, గాంధీపురం
రాజమహేంద్రవరం

In the Court of the 4th Additional District Judge at Kakinada

I.A. No. 729/2022
I.A. No. 728/2022
I.A. No. 83/2022 in
O.S. No. 274/2018

Between:
Yalla Veera Venkata Ramana and others ***...Petitioners/ Plaintiffs***
AND
Yalla Venkatachalam and Others ***...Respondents***

To: **Respondents/ Proposed Parties**
Legal Hairs:
R-13: Yalla Ganga Bhavani, W/o. (late) Venkata Balaji, Hindu, aged 41 years, R/o. D.No. 32-3-4, Yalla vari Street, Kakinada.
R-14: Yalla Lovaraju Naidu, S/o. (late) Venkata Balaji, Hindu, aged 21 years, R/o. D.No. 32-3-4, Yalla vari Street, Kakinada.
R-15: Yalla Venkatachalam, S/o. (late) Venkata Balaji, Hindu, aged 20 years, R/o. D.No. 32-3-4, Yalla vari Street, Kakinada.
(The proposed 13 to 15 are the proposed legal heirs of the deceased 2nd Defendant)
...Respondents

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన Yalla Venkata Balaji గారు చనిపోయినందున వారి వారసులు అయిన 13 to 15 రెస్పాండెంట్స్‌ను దావాలో ప్రతివాదులుగా చేర్చుట కొరకు పై నెంబరు పిటీషను దాఖలు చేసి I.A. 729/2022, I.A. 728/2022, I.A. No. 83/2022 లలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 18-4-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటీషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.వి.ఎస్.వి.లక్ష్మాజిరావు
అడ్వకేట్, కాకినాడ
సెల్: 9866211196